నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శుక్రవారం | 10 జనవరి 2025 | పేజీలు 8

## నెల్లూరు జిల్లా కమల దళపతి ఎవరు ?

### ప్రచారంలో ముగ్గురు పేర్లు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి ఎవరిని వరించనుందో అనే అంశంపై సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఇప్పటివరకు జిల్లా అధ్యక్షుడుగా కొనసాగిన వంశీధర్‌రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తున్నా.. అదే క్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు భరత్ కుమార్ యాదవ్, మొగరాళ్ల సురేష్ పేర్లు కూడా పోటీలోకి వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. నిన్నటి వరకు వంశీధర్ రెడ్డి, భరత్ కుమార్‌ల పేర్లు ప్రచారంలో ఉండగా.. నేడు మొగరాళ్ల పేరు కూడా తెరపై రావడంతో మరోసారి పోటీ రసవత్తరంగా మారిందని చెప్పవచ్చు.

## నేడు న్యాయవాదుల కోర్టు విధుల బహిష్కరణ



నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ : గుంటూరు జిల్లా పొన్నూరు న్యాయవాది బి.ప్రకాశరావుపై పొన్నూరు పోలీసుల దాడిని నిరసిస్తూ.. నెల్లూరు న్యాయవాదులు శుక్రవారం కోర్టు విధులను బహిష్కరించాలని నిర్ణయించారు. గురువారం జరిగిన అత్యవసర సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అలాగే గుంటూరు న్యాయవాదిపై దాడికి పాల్పడిన పొన్నూరు పోలీస్‌స్టేషన్ సీఐ, ఎస్ఐ, పోలీసులపై పోలీసు ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. శుక్రవారం జరగనున్న కోర్టు విధుల బహిష్కరణ కార్యక్రమానికి న్యాయవాదులు సహకరించాలని నెల్లూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉమామహేశ్వర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ ఎం.సుందరయ్య యాదవ్, జాయింట్ సెక్రెటరీ ఎస్‌వివిఎల్ ప్రసాద్ కోరారు.

### దేహధారుఢ్య పరీక్షలను పరిశీలించిన

## గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ట త్రిపాటి



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :**

పోలీస్ కవాతు మైదానంలో నిర్వహిస్తున్న కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలను గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ట త్రిపాటి పరిశీలించారు. మెయిన్ గేట్ ప్రవేశం దగ్గర నుండి డాక్యుమెంట్ వెరిఫికేషన్, బయోమెట్రిక్, ఫిజికల్ మెజర్మెంట్ టెస్ట్, ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్, 1600 మీటర్లు, 100 మీటర్లు, లాంగ్ జంప్ జరిగే అన్ని ప్రదేశాలను స్వయంగా సందర్శించి, అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఐజీ పలు సూచనలు జారీ చేశారు. ఎంపిక ప్రక్రియ సీసీ కెమెరాల నిఘాలో, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరుగుతుండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అభ్యర్థుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరం, మంచినీరు ఇతర అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని చెప్పారు. ఏపీ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు సూచించిన నియమాల ప్రకారం అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా, ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. దేహదారుఢ్య పరీక్షలకు హాజరైన అభ్యర్థులతో మాట్లాడి, వారి ఆరోగ్య పరిస్థితులపై ఈవెంట్స్ కొరకు చేసిన ప్రిపరేషన్‌పై ఆరా తీసి, వారిలో ఉత్సాహాన్ని నింపారు. ప్రతిభ ఆధారంగానే ఉద్యోగ నియామకాలు ఉంటాయని, ఎటువంటి దళారీల

-మిగతా 2లో

### సీఎం సహాయ నిధి

## చెక్కులు పంపిణీ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని ముసునూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం అనారోగ్యంతో బాధపడుతూ వివిధ వైద్యశాలలో చికిత్స పొందిన పది మంది లబ్ధిదారులకు సంబంధించి రూ.9,88,831లు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్టీఆర్ వైద్య సేవ కిందకు రాని పలు ఆరోగ్య సమస్యలకు వివిధ వైద్యశాలలో చికిత్స పొందుతున్న పొందడం జరిగిందని, వారికి ఇంటి పెద్దగా బిడ్డగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్థిక సహాయం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.




### టాగూర్ పాఠశాలలో..

## సంక్రాంతి సంబరాలు

లోపల పేజీలో

### తొక్కిసలాట బాధితులను పరామర్శించిన

## ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మృతి చెందడంపై కోవూరు ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు బాసటగా నిలిచారు. గురువారం ఉదయం హుటాహుటిన తిరుపతికి వెళ్లిన ఆమె.. తిరుపతిలోని పద్మావతి హాస్పిటల్స్, స్విమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. వారితో మాట్లాడి.. ధైర్యంగా ఉండాలని సూచించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లతో చర్చించారు. బాధితుల

-మిగతా 2లో



### ఆనం.. నోరు అదుపులో

## పెట్టుకో !

- హుందా రాజకీయాలకు మారుపేరు పర్వతరెడ్డి
- నారాయణ దగ్గర మార్కులు కోసమా... నీ తాపత్రయం

### ఆనం వెంకటరమణారెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ఊటుకూరు నాగార్జున

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

రాజకీయాల్లో సభ్యత మరిచి ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్న టీడీపీ నేత ఆనం వెంకటరమణారెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఊటుకూరు నాగార్జున ధ్వజమెత్తారు. నెల్లూరు నగరంలోని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఆయన మాట్లాడారు. కనీసం ఇంగిత జ్ఞానం లేకుండా ఆనం వెంకటరమణారెడ్డి మీడియా సమావేశాల్లో అసభ్య పదజాలాలను వాడుతూ, రాజకీయ విలువలను దిగజారుస్తున్నారన్నారు. 2019 ముందు రెడ్‌క్రాస్ ఎన్నికలకు ముందు కేవలం ఇంజక్షన్లు వేసే విధంగా ఉండేదని, ఇప్పుడు నెల్లూరు రెడ్‌క్రాస్

-మిగతా 2లో

## జెడ్పీలో పదోన్నతులు

జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో పని చేస్తున్న వివిధ క్యాడర్లలో 11 మంది పంచాయతీరాజ్ ఉద్యోగులకు పదోన్నతులు లభించింది. పదోన్నతి ఉత్తర్వులకు సహకరించిన జెడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జెడ్పీ సీఈవో విద్యారమ, డిప్యూటీ సీఈవో జె.మోహన్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు.

వివరాలు 2లో

## నేడు వైకుంఠ ఏకాదశి



# జెడ్పీలో పదోన్నతులు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో పని చేస్తున్న వివిధ క్యాడర్లలో 11 మంది పంచాయతీరాజ్ ఉద్యోగులకు పదోన్నతులు లభించింది. వారిలో సిహెచ్ పద్మజ, సీనియర్ సహాయకులు, మండల ప్రజా పరిషత్ జలదంకి నుండి మండల ప్రజా పరిషత్ ఉదయగిరికి పరిపాలన అధికారిగా.. నరేష్ బాబు, జూనియర్ సహాయకులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడమనూరు నుండి మండల ప్రజా పరిషత్ కోటకి సీనియర్ సహాయకులుగా.. రవికుమార్ జూనియర్ సహాయకులు, మండల ప్రజాపరిషత్ సైదాపురం నుండి మండల ప్రజా పరిషత్ వాకాడికి సీనియర్ సహాయకుడిగా.. నాగరాజు జూనియర్ సహాయకులు, మండల ప్రజా పరిషత్ అల్లూరు నుండి మండల ప్రజా పరిషత్ జలదంకి సీనియర్ సహాయకులుగా.. గజేంద్రబాబు జూనియర్ సహాయకులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గూడూరు (బాలుర) నుండి మండల ప్రజా పరిషత్ వెంకటగిరికి సీనియర్ సహాయకులుగా.. సిహెచ్ గిరిజా కుమారి రికార్డ్ అసిస్టెంట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాముదూరు నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడమనూరుకి జూనియర్ సహాయకులుగా.. మోహన వంశీ ల్యాబ్ అసిస్టెంట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఈదురు నుండి మండల ప్రజా పరిషత్ సూళ్లూరుపేటకి జూనియర్ సహాయకులుగా.. మురళీకృష్ణ రికార్డ్ అసిస్టెంట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెన్నపల్లి పాలెం నుండి మండల ప్రజా పరిషత్ సైదాపురంకి జూనియర్ సహాయకులుగా.. రాజకుమార్ లైబ్రరీ అసిస్టెంట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అనంతసాగరం నుండి మండల ప్రజాపరిషత్ బాలాయపల్లికి జూనియర్ సహాయకులు గాను.. ఎస్‌కె మజాహర్ రికార్డ్ అసిస్టెంట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గండిపాలెం నుండి మండల ప్రజా పరిషత్ దుత్తలూరుకి జూనియర్ సహాయకులు గాను.. శిరీష ఆఫీస్ సబార్డినేట్, మండల ప్రజా పరిషత్ వింజమూరు నుండి మండల ప్రజాపరిషత్ వరికుంటపాడు టైపిస్ట్ గాను పదోన్నతులు కల్పించారు. పదోన్నతి ఉత్తర్వులకు సహకరించిన జెడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జెడ్పీ సీఈవో విద్యారమ, డిప్యూటీ సీఈవో జె.మోహన్‌రావులకు, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్ట్రియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు లక్కాకుల పెంచలయ్య, ప్రధాన కార్యదర్శి దేవ ప్రసన్నకుమార్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పరిపాలనా అధికారులు కొండయ్య, ఎన్‌వి సుబ్రహ్మణ్యం, అనిల్ కుమార్, కెఎస్‌కే ముజీబ్, కే.భీమ్ రెడ్డి, జిల్లా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆనం.. నోరు అదుపులో పెట్టుకో !

*(మొదటి పేజీ తరువాయి)*

రాష్ట్రవ్యాప్తంగా నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. నువ్వు ఒక బచ్చా అని మేము కూడా అనగలమని.. కానీ, రాజకీయాల్లో విలువలు మరింత దిగజారకూడదని వదిలేస్తున్నామన్నారు. 2019 ఎన్నికల సమయంలో నెల్లూరు నగర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన నారాయణ ఓడిపోయి ఐదేళ్లు అంతు పంతులు లేకుండా పోయాడన్నారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్లో నారాయణ అనుచరులు అక్రమ కట్టడాలు చేస్తున్నారని, దీనిపై టీడీపీ నేత ఆనం వెంకటరమణారెడ్డి స్వయంగా కార్పొరేషన్ అధికారులకు నోటీసులు ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. అధికార పార్టీ నేతలు చేస్తున్నాడనడంతో ఆనం వెంకటరమణారెడ్డి నేడు నోరు మూసుకున్నారన్నారు. రాజకీయ కమిడియన్‌గా ఆనం వెంకట రమణారెడ్డి నిలిచిపోయారని వ్యంగంగా వ్యాఖ్యానించారు. ఉపాధ్యా య ఎన్నికల్లో ఒక చరిత్ర సృష్టించి మూడు జిల్లాల ఎమ్మెల్సీగా గెలుపొందిన పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిపై విమర్శలు మానుకోకుంటే.. అదే స్థాయిలో తమ విమర్శలు ఉంటాయని హెచ్చరించారు.

### దేహధారుడ్య పరీక్షలను పరిశీలించిన

## గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి

*(మొదటి పేజీ తరువాయి)*



మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ప్రశాంతంగా ముగిసిన పోలీసు కానిస్టేబుల్ నియామక దేహధారుడ్య పరీక్షలు.. చివరి రోజున 491 మంది అభ్యర్థులు హాజరయ్యారు. టైమింగ్ టెక్నికల్ ఇంజినీర్‌లను అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. జిల్లాలో 9 రోజుల పాటు దిగ్విజయంగా ఎంపిక ప్రక్రియ పూర్తి చేసిన పోలీసు, డీపీఓ సిబ్బందిని, అధికారులను, ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సౌజన్య, అడిషనల్ ఎస్పీ (ఏఆర్) మునిరాజ, డీఎస్పీలు శ్రీనివాసులు రెడ్డి, ఘట్టమనేని శ్రీనివాసరావు, రామారావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ శ్రీనివాసులు రెడ్డి, వెంకటేశ్వర రావు, సిబ్బంది పాల్గొన్నారు.

### తొక్కిసలాట బాధితులను పరామర్శించిన

## ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



*(మొదటి పేజీ తరువాయి)*

యోగ క్షేమాలపై ఆరా తీశారు. సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలని వారికి సూచించారు. బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, ఎవరూ అధైర్యపడొద్దని స్పష్టం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం 25 లక్షల పరిహారం ప్రకటించిన విషయంపై ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

# నేడు వైకుంఠ ఏకాదశి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** మన సంప్రదాయంలో వైకుంఠ ఏకాదశికి అత్యంత ప్రాముఖ్యత ఉంది. దీనినే ముక్కోటి ఏకాదశి అని అంటారు. ఈ రోజున వైష్ణవ ఆలయాలలో ఎదురుగా ఉన్న ద్వారాన్ని మూసేసి, ఉత్తర ద్వారాన్ని తెరిచి, ఆ ద్వారం నుంచి స్వామి దర్శనాన్ని చేయిస్తారు. ఈ ఉత్తర ద్వారాన్నే వైకుంఠ ద్వారమని అంటారు. వైకుంఠ ఏకాదశి యొక్క మూలం పద్మ పురాణం యొక్క పురాణంలో ప్రస్తావించారు. ఒకప్పుడు మురాసురుడు అనే అసురుడు ఉండేవాడు. అతను బ్రహ్మ నుంచి పొందిన వరం కారణంగా దేవతలకు నరకప్రాయంగా తయారయ్యాడు,ఆ అసురునితో పోరాడటానికి విష్ణువు సహాయం కోరారు. కానీ అతనిని ఓడించ లేకపోయారు,అప్పుడు శ్రీ మహా విష్టువు బదరీకాశ్రమ పరిసరాల్లోని సింహావతి అనే గుహకు ప్రయాణించాడు. మురాసురుడు అతనిని వెంబడించాడు. అక్కడ విష్ణువు తన దైవ శక్తితో సృష్టించబడిన యోగమాయ అనే దేవతను పిలిచాడు. ఆమె ఆ అసురుడిని చంపుతుంది. సంతోషించిన విష్ణువు ఆ దేవతకు 'ఏకాదశి' అనే నామకరణం చేసి ఆమె భూలోక ప్రజలందరి పాపాలను పోగొట్టగలదని ప్రకటించాడు. వైష్ణవ సంప్రదాయంలో ఏకాదశి సందర్భంగా ఉపవాసం పాటించి ఈ దేవతను పూజించిన వారందరూ వైకుంఠాన్ని పొందుతారని విశ్వసిస్తారు. ఆ విధంగా ధనుర్మాస శుక్ల పక్ష ఏకాదశి మొదటి ఏకాదశి వచ్చింది. మరొక పురాణం ప్రకారం విష్ణువు తన కోసం తపస్సు చేసిన ఇద్దరు అసురుల (రాక్షసులు) కోసం వరంగా తన నివాస ద్వారమైన వైకుంఠ ద్వారం తెరిచాడు. వైకుంఠ ద్వారం అని పిలువబడే ద్వారం నుండి బయటకు వస్తున్న విష్ణుమూర్తిని చూసిన వారు కూడా ఆయనతో పాటు వైకుంఠానికి చేరుకుంటారు. ఈ విధంగా వైష్ణవులు ఈ రోజున వైకుంఠ ద్వారం తెరవబడిందని. విష్ణు పురాణం ప్రకారం వైకుంఠ ఏకాదశి రోజున ఉపవాసం చేయడం సంవత్సరంలో మిగిలిన 23 ఏకాదశుల ఉపవాసంతో సమానం. ఏకాదశి రోజున ఉపవాసం చేయడం పవిత్రమైనదిగా పరిగణిస్తారు. పక్షంలోని 11వ రోజు ఏకాదశి నాడు సంపూర్ణ ఉపవాసం ఉండి జాగారం చేస్తారు. తెల్లవారు జామున విష్ణు దేవాలయాన్ని సందర్శిస్తారు. ద్వాదశి నాడు మధ్యాహ్నం తరువాత భోజనం చేస్తారు.

### వైకుంఠ ఏకాదశి నాడు

## ఏమి చేయాలి అంటే..

వైకుంఠ ఏకాదశి రోజున ప్రతిఒక్కరూ బ్రాహ్మి ముహూర్తంలో లేచి స్నానాదులు పూర్తిచేసుకోవాలి. భక్తిశ్రద్ధలతో వైష్ణవ ఆలయాలు దర్శించాలి. ముఖ్యంగా మహా విష్ణువును ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకుంటే ఆయన అనుగ్రహంతో పాటు శుభాలు కలుగుతాయి. ఈరోజు విష్ణు సహస్రనామ పారాయణం చేయడం వల్ల సమస్త పాపాలు తొలగి భగవంతుడి అనుగ్రహం కలుగుతుంది. ఈరోజు ఉపవాసం ఉండి ఎవరైతే మహా విష్ణువును ఆరాధిస్తారో.. ఉత్తరద్వార దర్శనం చేసుకొని విష్ణు సహస్రనామ పారాయణం చేస్తారో వారికి దైవ అనుగ్రహం కలిగి మోక్షానికి మార్గం ఏర్పడుతుంది అని విశ్వాసం.



# కుష్టు వ్యాధిగ్రస్తులకు కంటి పరీక్షలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సేవా జ్యోతి లెప్రసీ కాలనీలో జిల్లా వైద్య శాఖ అధికారిని డాక్టర్ వి.సుజాత ఆదేశానుసారం కుష్టు వ్యాధిగ్రస్తులకు కంటి పరీక్షలను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుష్టు నివారణ ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ ఖాదరవల్లి వ్యాధిగ్రస్తులకు అనేక సూచనలు చేశాడు. వ్యాధిగ్రస్తులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సవివరంగా వివరించారు. ఇందులో డిస్ట్రిక్ట్ న్యూ ప్లేస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేంద్రబాబు పేషెంట్లు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. సీజనల్ వ్యాధుల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. డాక్టర్ వి.సుజాత ఈ గ్రామంలో ప్రతినెల 10వ తేదీన మెడికల్ క్యాంపు నిర్వహించాలని సౌత్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 42 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అందులో ముగ్గురు కాంట్రాక్టుకు చికిత్సల అవసరమని తేల్చారు. 14 మందికి దృష్టిలోపం ఉందని వారికి కళ్ళజోళ్లను సూచించారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో నెల్లూరు లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఎం.మారుతి ప్రసాద్ వారి యొక్క సభ్యులు బాబురావు కాశం భాష రుత్విక్ కలిసి 60 మందికి బెడ్ షీట్లు, స్త్రీలకు శారీలు పురుషులకు లుంగీలు పంపిణీ చేశారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో



మైవాకర్స్ అసోసియేషన్ సభ్యులు బాలకోటయ్య వారి సతీమణి పి.లక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొని వారి దాతృత్వాన్ని సాటుకున్నారు ఈ కార్యక్రమంలో టిహెచ్ వార్డు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సునీత మెడికల్ ఆఫీసర్ రవీంద్రనాథ్ రెడ్డి, ఫిజియోథెరపిస్టు నరసింహులు డీపీ ఏమో మోహన్ రావు, గురవయ్య వారి సిబ్బంది సౌత్మాపూర్ ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎంలు ఆశలు పాల్గొన్నారు.



## ఉపాధి పనులు వేగవంతం చేయండి : ఏపీఓ

**సీతారాంపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని 14 పంచాయతీలలో ఉపాధి హామీ పనులు వేగవంతం చేసి కూలీల సంఖ్య పెంచాలని మండల ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో సుభాషిని తెలిపారు. గురువారం ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈసీ సువార్తయ్యా మాట్లాడుతూ.. ప్రస్తుతం జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. కొత్త పనులు మంజూరు చేయించి ప్రతి ఒక్క కూలీకి పనికి తగ్గట్టు వేతనం అందించాలని తెలిపారు. రైతులకు ఉపయోగపడే విధంగా పనులు చేయించాలని తెలిపారు. ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ కొత్త గ్రూపులను ఏర్పాటు చేయించాలని, స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో అవినీతికి అవకాశం లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం ఫీల్డ్ అసిస్టెంట్ జగదీష్, బసినేనిపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ బద్వేల్ సుబ్బారెడ్డి, చిన్న నాగంపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సెలవుల్లో స్కూలు నడిపితే..

### యాజమాన్యంపై చర్యలు : ఎంఈఓ



**కావలి, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జనవరి 10వ తేదీ నుండి 19వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా సంక్రాంతి సెలవులు ప్రకటించారని గురువారం కావలి మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య తెలిపారు. అందులో భాగంగా కావలి పట్టణంలో ఉన్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం తప్పనిసరిగా ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయాలని అటు లేని పరిస్థితుల్లో యాజమాన్యాలు తరగతులు నిర్వహిస్తే నిర్వహించిన యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులకు ఇంటి వద్దనే చదువుకునే విధంగా ఆయా స్కూల్స్ హెడ్మాస్టర్లు, సబ్జెక్టు టీచర్లు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండి మానిటరింగ్ చేయాలని తెలిపారు. వందరోజుల యాక్షన్ ప్లాన్ ప్రకారం టెన్త్ క్లాస్ విద్యార్థిని విద్యార్థులు పిల్లలు వద్దనే చదువుకునే విధంగా ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని వారు తెలిపారు.




## పండుగ మూలాలను

# విద్యార్థులు తెలుసుకోవాలి!

### ఓవెల్ ఐసిఓ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు.

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ అన్నమయ్య సర్కిల్ వద్ద గల ఓవెల్ ఐసిఓ పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణమంతా తోరణాలు చెరుకు గడలతో, రంగవల్లికలతో, పల్లెటూరి వాతావరణం తీసుకొచ్చారు. కాలుష్యం లేని భోగిమంటలతో వేడుకలకు నాంది పలికారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో హాజరయ్యారు. వేదికపై సంక్రాంతి లక్ష్మిని అలంకరించి ఆరాధించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ యు.రమణనాయుడు మాట్లాడుతూ.. మన సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు మన పండుగల్లోనే దాగున్నాయన్నారు. కావున విద్యార్థులు పండుగలోని మూలాలను తప్పక తెలుసుకోవాలన్నారు. సంక్రాంతి పండుగంటేనే భోగి మంటలు, పిండి వంటలు, రంగవల్లికలు, గొబ్బెమ్మలు, హరిదాసులు, కొత్త అల్లుళ్ల రాకపోకలు, కోడి పందాలు, ఎడ్ల పందాలు, గాలి పటాలు, ఇలా సంక్రాంతి పండుగ ఆద్యాంతం విశిష్టతల సమ్మేళనం, అంతటి ప్రఖ్యాతి గాంచిన సంక్రాంతి పండుగను ప్రతి ఇళ్లల్లో సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో ప్రమీల, జిఎం.మహదేవయ్య, ఈడి.బాలు కన్వీనర్ వి.సుధీర్ బాబు, ఎజియం కిషోర్, రహమతున్నిషా ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

## నలంద స్కూల్ స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని విక్రమ సింహపురి యూనివర్సిటీ పీజీ సెంటర్లో జరిగిన నలంద స్కూల్ స్పోర్ట్స్ మీట్‌ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. జాతీయ జెండాను నలంద స్కూల్ క్రీడా జెండాను ఆవిష్కరించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించి అనంతరం, విద్యార్థులతో సరదాగా కొద్దిసేపు వాలీబాల్ క్రీడను ఆడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు క్రీడాకారులు అభిమానులు పాల్గొన్నారు.

## సబ్సిడీ ఋణాలకు దరఖాస్తులు ఆహ్వానం : ఎంపీడీఓ

**అనుముసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండలంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మరియు ఇతర కార్పొరేషన్ల ద్వారా ఆర్థికంగా వెనకబడిన వారికి జీవనో జీవనోపాధి కల్పించు నిమిత్తం 46 మందికి సబ్సిడీతో కూడిన బ్యాంకు ఋణములు అందజేయుటకు ఈనెల 16వ తేదీ లోపల ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఎంపీడీవో పి.ప్రసన్న కుమారి కోరారు. బీసీ కార్పొరేషన్ ద్వారా 30 మంది, కాపు కార్పొరేషన్ ద్వారా 4, రెడ్డి కార్పొరేషన్ ద్వారా 4, ఈబీసీ కార్పొరేషన్ ద్వారా 5, కమ్మ కార్పొరేషన్ ద్వారా 2, ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా 1 మొత్తము 46 మందికి సబ్సిడీతో కూడిన బ్యాంకు ఋణాలు అందజేయడం జరుగుతుందని ఎంపీడీవో పేర్కొన్నారు. సబ్సిడీ ఋణాలకు దరఖాస్తు చేయువారు వారి దరఖాస్తును ఏపీఓబీఎంఎంఎస్ నందు ఈనెల 16వ తేదీ లోపల ఆన్‌లైన్ చేయవలెను. దరఖాస్తుదారుడు కులము సర్టిఫికేట్, పుట్టిన తేదీ సర్టిఫికేట్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంక్ పాస్బుక్ మరియు సెల్ ఫోన్ నంబర్ తీసుకుని ఆన్‌లైన్ సెంటర్స్ నందు గాని సమీప సచివాలయంలోగాని దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఎంపీడీవో ప్రసన్నకుమారి తెలిపారు.

## అపార్ భాద్యత సీఆర్ఎంటిలదే : ఎంఈఓ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** అపర్ ఎస్ఏ వన్ మార్కులు ఎంట్రీ బాధ్యత సిఆర్ఎంటిల దేనని ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి-2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు గురువారం స్థానిక కార్యాలయంలో సిఆర్ఎంటిసిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్రాంతి సెలవులలో సిఆర్సిఆర్ఎంటిలు వారి వారి కాంప్లెక్స్ స్కూల్స్ పరిధిలోని పాఠశాలల వివరాలు సచివాలయ పంచాయతీ కార్యదర్శి వారికి అందించి హౌస్ హోల్డ్ సర్వేనందు మ్యాపింగ్ కానీ విద్యార్థుల వివరములతో పంచాయతీ కార్యదర్శి వచ్చినప్పుడు వారికి సరియైన సమాచారం ఇచ్చే విధంగా ప్రధానోపాధ్యాయులకు తెలియజేయవలెను. అపార్ ఎంట్రీ, ఎస్ఏ 1 మార్క్స్ ఎంట్రీ, పదవ తరగతి విద్యార్థుల 100 రోజుల యాక్షన్ ప్లాన్‌కు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు మండల విద్యాశాఖ అధికారి వారికి తెలియజేయవలెనని చెప్పారు. 10వ తరగతి విద్యార్థులకు సంబంధించిన 100రోజుల యాక్షన్ ప్లాన్‌కు సంబంధించి విద్యార్థుల గ్రేడ్స్ వివరాలు, ఉపాధ్యాయులచే విద్యార్థుల దత్తత వివరాలు, విద్యార్థుల కేస్ స్టడీ వివరములకు సంబంధించి రిజిస్టర్స్ మెయింటింగ్ చేయవలెనని ప్రధానోపాధ్యాయులకు సిఆర్ఎంటిలు తెలియజేయమని చెప్పారు.

## నాణ్యమైన వైద్య సేవలు అందించాలి : ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని ఆటోనగర్‌లో నూతనంగా ప్రారంభించిన మనీషా డెంటల్ వైద్యశాలను గురువారం కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ప్రారంభించారు. అనంతరం శాసనసభలో మాట్లాడుతూ.. నాణ్యమైన మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మనలను పొందాలని తెలిపారు. ప్రజలకు కావలసిన వస్తువులు కల్పించి అధునాతన వైద్యం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, పోతుగంటి అలేఖ్య తెలుగుదేశం పార్టీ నాయకులు వైద్యులు, వారి దంపతులు పాల్గొన్నారు.

## మాకు న్యాయం చేయండి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరానికి చెందిన కిసాన్ నగర్ వాసులైన చల్లా విజయమ్మ, తన కుమార్తె చల్ల నాగమణి తమకు న్యాయం చేయాలని కోరారు. గురువారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. తమ ఇంట్లో తాము ఉంటే స్థానికంగా ఉన్న జీవన్, మాదాల వెంకటలక్ష్మి ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిపొమ్మని వేధిస్తున్నారని పేర్కొన్నారు. తమను రోజు పలు రకాలుగా ఇల్లు ఖాళీ చేయించాలని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తమ సొంత ఇంట్లో తాము ఉండే విధంగా చూడాలని కోరారు.

# వివేకానంద యోగ సెంటర్‌ను ప్రారంభించిన తహసిల్దార్

**కొడవలూరు, మేజర్‌న్యూస్ :** కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామంలో నాయి బ్రాహ్మణ శ్రీ త్యాగరాజ స్వామి సంగీత కళాక్షేత్రం నందు నాయి బ్రాహ్మణ సేవా సంఘం యోగా గురువు డాక్టర్ బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వివేకానంద యోగ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొడవలూరు మండల తాసిల్దార్ స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీవో సుబ్బారావు పాల్గొని యోగా సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం తహసిల్దార్ స్ఫూర్తిరెడ్డి మాట్లాడుతూ.. ఉచిత యోగా సెంటర్‌ను నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అన్నారు, యోగ అనేది మానసిక ఉల్లాసం శారీరకద్రఢత్వం, ఆధ్యాత్మిక పరంగా కూడా ఈ మూడు విషయాల్లో మనిషిని ఆరోగ్యంగా ఉంచేందుకు యోగా మనకి ఉపయోగపడుతుంది అనిమన భారతదేశం నుంచి పుట్టిన అద్భుతమైనది యోగని ప్రపంచానికి తెలియ చెప్పిందే మన భారతీయులు అని అన్నారు, ఉచితంగా నేర్పుతున్న యోగాను చుట్టుపక్కల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ స్ఫూర్తిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బారావు, మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్




వసంత కుమారి పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్, బోగల్లు రాధాకృష్ణారెడ్డి, కుమారుడు బొగల్లు వెంకటరెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మందిపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, రమణారెడ్డి, దిలీప్ రెడ్డి, యోగానంద రెడ్డి, కరకటి మల్లికార్జున, సిద్ధార్థ, పి.శేషాద్రి, నాసిన ప్రసాదు, ప్రవీణ్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఈసీఈ డిపార్ట్మెంట్, ఎన్ఎస్ఎస్ సంయుక్తంగా ముందస్తు సంక్రాంతి సంబరాలను కోలాహలంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో హిందూ సాంప్రదాయ, తెలుగు రాష్ట్రాల సంప్రదాయాలు ఉట్టిపడేలా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటగా భోగి మంటలతో ప్రారంభించి భోగిమంట చుట్టూరు కోలాటాల కొలహలంతో సందడి చేశారు. అనంతరం రంగవల్లుల పోటీలతో కళాశాల విద్యార్థినులు ఉత్సాహంతో ఉల్లాసంగా సాగిందని తెలిపారు. రంగవల్లులలో మొదటి బహుమతిగా పీ.స్మైల్ ఈసీఈ సెకండ్ ఇయర్, ద్వితీయ బహుమతి టీ.మేఘన థర్డ్ ఏఐ డిఎస్, తృతీయ బహుమతిని పి.భాను సెకండ్ ఏఐ డిఎస్ విద్యార్థినులు గెలుపొందగా వారికి ప్రిన్సిపల్, అధ్యాపకులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం కన్సిలేషన్ బహుమతులను కూడా ఐదుగురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈసీఈ డిపార్ట్మెంట్ హెచ్ఓడి వి.సునీల్ రెడ్డి, ఏవో ఆర్‌వి రమణారెడ్డి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఏ.కిరణ్ కుమార్ అన్ని విభాగాలు అధిపతులు అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# జోగుపల్లి వీఆర్వోను వెంటనే సస్పెండ్ చేయాలి

## అఖిలభారత రైతు కూలి సంఘం నిరసన

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని జోగిపల్లి గ్రామంలో పేదల దళితులకు ఇచ్చిన అసైన్మెంట్ భూములను కాజెయ్యాలని కుట్రతో కక్ష కటి వారిపై దాడి చేసి కులం పేరుతో దూసించిన గ్రామ తెలుగుదేశం నాయకులపై కట్టిన చర్యలు చేపట్టి వారికి సహకరించిన గ్రామ వీఆర్ఓ సూర్యను విధుల నుండి తొలగించాలని జిల్లా రైతు కూలి సంఘం అధ్యక్షులు డీపీ పోలయ్య అన్నారు. సైదాపురం లోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో నిరసన చేపట్టి అనంతరం తహసీల్దార్ ఈగా రమాదేవి లిఖిత పూర్వకంగా వినతిపత్రం చేశారు. సైదాపురంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో దళితులతో కలసి నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం గ్రామ రెవిన్యూ అధికారి సూర్యను వెంటనే విధుల నుండి తొలగించాలని వారు నినాదాలు చేస్తూ డిమాండ్ చేశారు. ఈ సందర్భగా అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు పోలయ్య మాట్లాడుతూ.. సైదాపురం మండలంలోని జోగిపల్లి గ్రామంలో దళితులకు సాగు చేసుకుంటున్న అసైన్మెంట్ భూములపై కన్నేసిన కుట్ర దారుడు గ్రామ తెలుగుదేశం నాయకుడు మెకల కృష్ణం నాయుడు అధికార బలంతో దళితులను భయభ్రాంతులకు గురి చేసి ప్రభుత్వ రికార్డ్సలను తారుమారు చేసి వారి భూములను కాజెయ్యాలని కుట్రతో ఈ దాడులకు పాల్పడుతున్నాడని, భూ స్వాములకు వత్తాసు పలుకుతూ దళితుల రికార్డ్స్ తరుమారు చెయ్యటం



లో గ్రామ రెవిన్యూ అధికారి సూర్య అందవేదిన చెయ్యి ఉందని అతని పై ఎన్నో ఆరోపణలు ఉన్న నేపథ్యంలో ఈ దళితుల భూములను కాపాడుకోవలసిన అవసరం జిల్లా, మండల అధికారులపై ఉందని ఆరోపించారు. ఈ విషయంపై కీలక పాత్ర పోషిస్తున్న, భూ కబ్జాదారులకు సహకరిస్తున్న గ్రామ రెవిన్యూ అధికారి సూర్యను మరియు ఇతర అధికారుల పై తక్షణం జిల్లా ఉన్నత అధికారులు స్పందించి క్రిమినల్ కేసులు నమోదు చేసి, విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ దళితుల హక్కులను జిల్లా జాయింట్ కలెక్టర్‌కూ నివేదిక అందచేయ్యాలని కోరారు. వారు ఆవేశంతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జోగిపల్లి గ్రామ దళితులు, ఐఎఫ్‌టీయో జిల్లా కార్యదర్శి రమేష్, జిల్లా రైతు కూలి సంఘం కార్యదర్శి అంకయ్య, నాయకులు వెంకటయ్య, మమతా, రమణమ్మ, యశోదమ్మా, సారదలు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షుడిగా కనుమర్లపూడి

**కావలి, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులుగా మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్‌ను కనుమర్ల వెంకటనారాయణ నియమించారు. నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు బుధవారం కావలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం



వారు మాట్లాడుతూ.. నా మీద నమ్మకం ఉంచి నాకు ఈ పదవి వచ్చేందుకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే, అలాగే వైఎస్ఆర్సిపి పార్టీ ఉన్నత అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే నా మీద నమ్మకం ఉంచి ఈ పదవి బాధ్యతలకు అప్పుచెప్పినందుకు పార్టీని బలోపితం చేసేందుకు కృషిచేసి పార్టీకి మంచి కీర్తి, ప్రతిష్టలు తీసుకొస్తానని తెలిపారు.

# రహదారులపై ప్రయాణపు ఇక్కట్లు తీరుతాయి



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధిపై దృష్టి సారించింది. ముఖ్యంగా పంచాయితీల్లో మెరుగైన సీసీ రోడ్ల నిర్మాణం తో పాటు, ప్రధాన రహదారులపై మరమ్మత్తు పనులు చేపట్టడం హర్షనీయం అని మండల టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ కొప్పాల నరసింహులు అన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో అభివృద్ధి పనులు చేసిందేమీ లేదు అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలల కాలంలోనే మెరుగైన రహదారుల ఏర్పాటుపై శ్రద్ధ వహించడం శుభ పరిణామం అన్నారు. ప్రస్తుతం మండలంలోని పలు చోట్ల రహదారులకు ఇరు ప్రక్కల జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టుతూ ఉండటం, ప్యాచింగ్ పనులు చేసేందుకు పనులు జరుగుతున్నాయి అన్నారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధి పనులు పథకాల అమలులో ప్రతి టిడిపి కార్యకర్త సైనికునిలా పనిచేస్తామని తెలిపారు.

# బాల్య వివాహాల వల్ల అనర్థాలు వస్తాయి..



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** బాల్య వివాహాల వల్ల అనర్థాలు వస్తాయని ప్రభుత్వ అధికారులు అన్నారు. గురువారం ముత్తుకూరు మండలంలో మండల స్థాయి నందు శిక్షకులుకు కిశోరి వికాసం పై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ప్రాజెక్టు నిర్వహించింది. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ దేవీ కృప, మండల విద్యాశాఖ అధికారులు మధుసూదన్, హేమ సుందర్, ఎంపీడీవో నాగమణి, ఐసిడీఎస్ ఓఆర్‌డబ్ల్యుకే సుమ, టీచర్ రమేష్, సిడిపిఓ రాజ్యలక్ష్మిలు ఆయా అంశాలపై అజెండాగా సెక్షన్ ఇచ్చారు. గ్రామ సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు, అంగన్వాడీ టీచర్లు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, సచివాలయాల ఏఎన్ఎంలు, మహిళా సంరక్షణ కార్యదర్శులు కిశోరి వికాసం పై పలు విషయాలు తెలుసుకొని శిక్షణ పొందినారు. లింగ వివక్షత, మానవ అక్రమ రవాణా, నైపుణ్యం ఉపాధి, ఆత్మరక్షణ, సంపూర్ణ ఆహార ఆరోగ్యం, స్వచ్ఛమైన విద్య, వ్యక్తిగత రుతుస్రావ పరిశుభ్రత, బాల్య వివాహాలు అరికట్టుట, లైంగిక వేధింపులు నుండి రక్షణ తదితర అంశాలపై శిక్షకులు శిక్షణ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం నిర్మల, సూపర్ వైజర్లు మంజుల, ఆమణ్ణమ్మ, సుబ్బమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే కాకర్ల



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పులిగుంట మధుమోహన్ రెడ్డి గారి మనవడు పులిగుంట మక్షర్త మ్రిగస్త్య రెడ్డి మొదటి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ విచ్చేసి చిన్నారి మక్షర్త మ్రిగస్త్య రెడ్డిని అక్షంతలు వేసి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జలదంకి మండల తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ్ నగర్‌లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు

- రూరల్ పెద్ద ఎత్తున అభివృద్ధి పనుల జాతర
- టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ నియోజకవర్గ పరిధిలోని 23వ డివిజన్, కళ్యాణ్ నగర్‌లో 18 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్ల పనులను టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక జాతరలాగా సాగుతున్నాయని. టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశామంటే ఆ పని ఖచ్చితంగా పూర్తికావలసిందేనన్నారు. స్థానిక ప్రజల అభ్యర్ధనల మేరకే నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, రాబోయే రోజుల్లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చి దిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీ కనుపర్తి గంగాధర్, స్థానిక కార్పొరేటర్ దుద్దుగుంట (ఒరిస్సా) శ్రీనివాసులు రెడ్డి, మేకల మధు, పామూరు సుధాకర్ రెడ్డి, పుల్లా రెడ్డి, చల్లా సుబ్బన్న, పామూరు మస్తాన్ రెడ్డి, అబ్బు వెంకట రమణ, మల్లికార్జున, బాబ్జి, రమణయ్య, మురళి రెడ్డి, మల్లికార్జున రెడ్డి, వెంకట రమణయ్య, డిఆర్, హరి బాబు, జిలల్, శేషయ్య, బీజేపీ నాయకులు యరబోలు రాజేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 'విజయదీపిక - స్టడీ మెటీరియల్'పై సమీక్ష



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నందు 'విజయదీపిక - స్టడీ మెటీరియల్' రూపొందించిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. మార్చి 2025 జరగబోవు ఎస్ఎస్‌సీ పరిక్షలకు, జిల్లాలో వున్న 318 జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 15,597 పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులను సమాయత్తం చేయుటకు, అన్ని సబ్జెక్టులకు సంబందించిన షుమారు 40 మంది ఉపాధ్యాయులు, విషయ నిపుణులతో చర్చించి ప్రశ్నల వారీగా పాఠ్యాంశములలోని ముఖ్య ప్రశ్నలను, మాదిరి ప్రశ్నపత్రాలను రూపొందించి 'విజయదీపిక - స్టడీ మెటీరియల్" (ఇంగ్లిష్, తెలుగు మీడియం)లలో జిల్లా ప్రజా పరిషత్ ద్వారా విద్యార్థులకు అందిస్తున్నాము. "విజయదీపిక - స్టడీ మెటీరియల్" రూపొందించడంలో కృషి చేసిన షుమారు 40 మంది ఉపాధ్యాయులను ఈరోజు సన్మానించడం జరిగిందన్నారు. ఈ స్టడీ మెటీరియల్ జిల్లాలోని అన్ని పాఠశాలలకు నిన్న నుండి పంపిణి చేయడం ప్రారంభం అయిందని, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు భావి జీవితాన్ని దృష్టిలో వుంచుకొని, మీ తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చుటకు ప్రణాళికాబద్ధంగా పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలను సాధిస్తారని ఆశిస్తున్నానన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులంతా అంకిత భావంతో కృషిచేసి మెరుగైన ఫలితాల సాధనకై, ఫలితాలలో జిల్లాను ప్రధమ స్థానములో నిలపాలని కోరుకుంటున్నాను. 'స్టడీ మెటీరియల్'ను రూపొందించిన నిపుణులైన ఉపాధ్యాయులకు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ "స్టడీ మెటీరియల్" తయారీ కొరకు కృషి చేసిన జడ్పీ సీఈఓ విద్యరమకి, జడ్పీట డిప్యూటీ సీఈఓ మోహన్ రావుకి, డీఈఓ బాలాజీ రావుకి, డీసీఈబీ సెక్రటరీ టీవీ రామకుమార్‌కి నా ధన్యవాదాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ, డిప్యూటీ సీఈఓ, డీఈవో, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్‌లను ప్రతిరోజు పర్యవేక్షించండి : కమిషనర్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లను ప్రతిరోజు సంబంధిత నోడల్ అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు. స్థానిక ఇందిరా భవన్ రోడ్డు లోని అన్న క్యాంటీన్‌ను కమిషనర్ గురువారం ఉదయం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్ నందు కమీషనర్ స్వయంగా అల్పాహారం స్వీకరించారు క్యాంటీన్‌లో ప్రజలకు అందుతున్న భోజన నాణ్యత, తాగునీరు, వంటశాల నిర్వహణ, నిర్ణీత సమయంకు టిఫిన్, భోజనం ఏర్పాటును తదితర అంశాలను కమిషనర్ పరిశీలించారు. సంబంధిత నోడల్ అధికారులు ప్రతిరోజు తనిఖీ చేసి ఆహార నాణ్యత, మోతాదు తదితర అంశాలను క్రమం తప్పకుండా, క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు అందజేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ 46వ డివిజన్ మండపాలవీధి, కాపు వీధి, గడ్డంవారి వీధి, ట్రంకు రోడ్డు, తదితర ప్రాంతాలలో పర్యటించారు. మరమ్మతులకు గురైన డస్ట్ బిన్ల స్థానంలో వేరే కొత్త వాటిని ఏర్పాటు చేయాలని సూచించారు. నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలాలు పరిశుభ్రంగా ఉండేలా, ప్రజలకు ఉపయోగపడేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులంతా విధుల నిర్వహణలో తప్పనిసరిగా యూనిఫామ్, గ్లౌజులు ధరించాలని ఆదేశించారు. భూగర్భ డ్రైనేజీ కనెక్షన్లను ప్రతి గృహానికి అనుసంధానించే చర్యలు వేగవంతం చేయాలని, భూగర్భ డ్రైనేజీ కనెక్షన్ తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. నగరవ్యాప్తంగా రోడ్లపై ఉన్న గుంతలు, ప్యాచ్ వర్క్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. నూతన భవన నిర్మాణాల ప్రాంగణంలో భవనానికి సంబంధించిన నిర్మాణ ప్లాను, అప్రూవల్ అనుమతులను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వార్డు సచివాలయ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి ఆస్తి పన్ను, నీటి కుళాయి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని 100శాతం వసూళ్లు రాబట్టాలని సూచించారు. విద్యుత్ స్తంభం ఉన్న ప్రతి పోల్ కు విద్యుత్ లైటును ఏర్పాటు చేయాలని, మరమ్మత్తులు గురైన వాటి స్థానంలో నూతన లైట్లు క్రమం తప్పకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇంటింటి చెత్త సేకరణలో ఇరుకైన సందులలో చిన్నపాటి పుష్కార్ట్ వాహనాలను వినియోగించి చెత్త సేకరణ క్రమం తప్పకుండా జరపాలని కమిషనర్ ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున 46వ డివిజన్ లోని మూడు సచివాలయాల అడ్మిన్ కార్యదర్శులకు షోకాజు నోటీసులు జారీ చేయమని అధికారులను కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా నూతన నిర్మాణాలను గుర్తించడం, రోడ్డు ఆక్రమణల అంశంపై విధులు సరిగా నిర్వహించనందున ప్లానింగ్ సెక్రటరీకి షోకాజ్ నోటీసు జారీ చేయమన్నారు. విధులలో అలసత్వం ప్రదర్శించిన వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, రెవిన్యూ, ఇంజనీరింగ్, ప్లానింగ్ సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌ను పరిశీలన : టీడీపీ నాయకులు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని మద్రాస్ బస్టాండ్, కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్‌ను తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏఒక్క పేదవాడు కూడా ఆకలితో ఉండకూడదని రాష్ట్రమంతటా అన్నా క్యాంటీన్‌లను ప్రారంభించి, 5 రూపాయలకే నాణ్యమైన ఆహారాన్ని మూడుపూటల అందించే గొప్ప కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పున:ప్రారంభించారు. మద్రాసుబస్టాండ్ కూరగాయల మార్కెట్‌కు జిల్లా నలుమూలల నుంచి నిత్యం ప్రజలు వస్తుంటారు. ప్రజలందరికీ అన్నా క్యాంటీన్ ద్వారా అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఆహారం దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ జలదంకి సుధాకర్, టీడీపీ నాయకులు శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో పత్రిక స్వేచ్ఛ అవసరం

## సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్ఐ



**జలదంకి, మేజర్‌న్యూస్ :** నేటి సమాజంలో పత్రికల పాత్ర కీలకమైనదని వీటికి స్వేచ్ఛ అవసరమని జలదంకి ఎస్ఐ లతీపున్నిషా పేర్కొన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో సూర్య దినపత్రిక క్యాలెండర్ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం భారతదేశంలో మీడియా కీలకంగా పాత్ర తోపాటు ప్రజాస్వామ్యుల ప్రక్రియలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. సమాజం, పాలనలపై పత్రికలు దిశ నిర్దేశం చేస్తున్నాయన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ పత్రికలు ప్రాముఖ్యతను తెలుసుకొని ఆదర్శవంతంగా నిజాయితీగా ఉండాలని సూచించారు. మండలంలో శాంతి భద్రతల విషయంలో ప్రతి ఒక్కరూ పోలీస్ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు వైస్ చైర్మన్ పులుగుంట మధుమోహన్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు ముడీ కిషోర్ రెడ్డి, ఉప సర్పంచ్ కూరపాటి మాలకొండ రెడ్డి(చిన్న) టీడీపి ఉపాధ్యక్షులు కంచర్ల వినోద్ నాయుడు, ఐ-టిడిపి అధ్యక్షులు ఏగూరి రఘు, ఎంపీటీసీ మాధవరావు, గోసు ప్రసాద్, విబిత్, ఫయాజ్, ఏఎస్ఐ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంకేఎస్ పాఠశాలలో సంక్రాంతి వేడుకలు

**బోగులు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం అక్కరాజు వారి కండ్రిక ఎంకేఎస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం సంక్రాంతి పండుగ వేడుకలను పాఠశాల యాజమాన్యం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. హిందూ సంప్రదాయాలు ఉట్టిపడేలా భోగి మంటలతో చిన్నారులు రంగు రంగుల ముగ్గులతో ముందస్తు సంక్రాంతి పండుగను జరుపు కున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సాధనాల మనోహర్‌నాయుడు, సాధనాల స్వప్న, పాఠశాల అధ్యాపకులు చిన్నారులు పాల్గొన్నారు.



# పంటలసాగులో మెళుకువలు పాటించాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పంటలసాగులో రైతులు తగిన మెళుకువలు పాటించాలని వ్యవసాయ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్త పి.మధుసూధనరావు కోరారు. గురువారం ఆత్మకూరు మండలం మహిమలూరులో మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మండలంలోని కరటంపాడు, వెన్నవాడ, బోయలచిరువెళ్ళ గ్రామాల్లో వరిపైరును పరిశీలించారు. ఈ క్షేత్ర సందర్శనలో కూడా మధుసూధనరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలను ఆయన నివృత్తి చేశారు. ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణ, నీటి యాజమాన్య విధానాల గురించి ఆయన వివరించారు. రైతులు పంటలసాగులో తగు జాగ్రత్తలు పాటించాలని, అధికరంగా ఎరువుల వినియోగం లేకుండా చూడాలని, సేంద్రియ ఎరువులు అత్యంత ప్రయోజనకరమని ఆయన పేర్కొన్నారు. వరిసాగులో ముందస్తుగా నాటినందున వెన్ను తీయడం జరుగుతుందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దిగుబడులు బాగా పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ సి.మారుతీదేవి మాట్లాడుతూ ప్రస్తుతం వరిలో జింక్‌లోపం కన్పిస్తుందన్నారు. నివారణకు రైతులు ఒక లీటరునీటికి 2గ్రాముల జింక్‌సల్ఫేట్ వంతున కలిపి వారంరోజుల వ్యవధిలో పిచికారి చేసుకోవాలని సూచించారు. సల్ఫర్ కలిగిన కాంప్లెక్స్ ఎరువుల వాడకాన్ని



తగ్గించుకోవాలని, పైపాటుగా యూరియా, పొటాష్ వాడాలని ఆమె పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో వరిపైరును వారు రైతులతో కలిసి పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేయడంతోపాటు వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఏడిఏ వి.దేవసేనమ్మ, మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు, ఎంపిఇవో షేక్ నవాజ్, విఏఏలు షేక్ యస్థాని, ఐ.దీప, శ్రావణి, జిల్లా తెలుగురైతు కార్యదర్శి మద్దినేని నారాయణ, మహిమలూరు, కరటంపాడు, వెన్నవాడ, బోయలచిరువెళ్ళ గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# దుకాణాదారులు హద్దులుదాటితే చర్యలు : సీఐ గంగాధర్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో దుకాణాదారులు తమకు కేటాయించిన స్థలంహద్దులను దాటి రోడ్డుపైకి వస్తువులు పెడితే వారిపై తగు చర్యలు తీసుకుంటామని స్తానిక సీఐ గంగాధర్ హెచ్చరించారు. దుకాణాలవద్ద రోడ్డుపైకి వస్తువులు పెడుతుండడంతో ట్రాఫిక్‌కు కూడా అంతరాయంగా ఉంటోంది. సిఐ గంగాధర్ గురువారం పట్టణంలోని మెయిన్‌రోడ్డుపై దుకాణాలవద్ద పరిశీలించారు. స్తానిక ఎస్ఐ షేక్ జిలానీతో కలిసి ఆయన స్థానిక సోమశిలరోడ్డు సెంటర్‌నుండి సత్రంసెంటర్ వరకు పర్యటించి పరిశీలించారు. షాపుల ఎదుట నిర్మించిన సైడుకాలువలను దాటి రోడ్డుపైకి వస్తువులు, బోర్డులు ఏర్పాటు, వాహనాలను నిలపడం గమనించిన సిఐ ఆయా దుకాణాదారులను హెచ్చరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాలనుండి ప్రజలు అధికంగా ఆత్మకూరుకు విచ్చేస్తుంటారని, వాహనాల రద్దీకూడా ఉంటుందని ఆయన పేర్కొంటూ దుకాణాల ముందు ఎలాంటి వస్తువులు పెట్టరాదని, వాహనాలను నిలుపరాదని ఆయన సూచించారు. పట్టణ ప్రదానవీధుల్లో వాహనాలను నిలిపేందుకు మార్జిన్ ఏర్పాటు గురించి మున్సిపల్ కమీషనర్‌తో కలిసి పరిశీలిస్తామని సిఐ పేర్కొన్నారు. పండుగల సందర్భంగా రద్దీని దృష్టిలో ఉంచుకొని దుకాణాదారులు సహకరించాలని ఆయన సూచించారు. దుకాణాలముందు రోడ్డుపైకి వస్తువులు ఉంచితే వాటిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేస్తామని సిఐ హెచ్చరించారు.

# క్రికెట్ పోటీల్లో విన్నర్‌గా ఎస్ఆర్‌జె డిగ్రీకాలేజి

## రన్నర్‌గా ఉదయగిరి కాలేజి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని డాక్టర్ ఎస్ఆర్‌జె డిగ్రీకాలేజిలో విక్రమసింహపురి విశ్వవిద్యాలయ అంతర్‌కళాశాలల క్రికెట్ పోటీలు ఫైనల్‌మ్యాచ్ గురువారం జరుగగా స్థానిక డాక్టర్ ఎస్ఆర్‌జె డిగ్రీకాలేజి జట్టు విజేతగా నిలిచింది. బుధవారం టోర్నమెంట్స్ ప్రారంభమైన విషయం విధితమే. గురువారం డాక్టర్ ఎస్ఆర్‌జె డిగ్రీకాలేజి జట్టు, ఉదయగిరి ఎంఆర్‌ఆర్ డిగ్రీకాలేజి జట్టుల మద్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. టాస్‌గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఉదయగిరి కాలేజి జట్టు నిర్ణీత 12ఓవర్లలో 7వికెట్లుకు 84పరుగులు చేశారు. డాక్టర్ ఎస్ఆర్‌జె డిగ్రీకాలేజి జట్టు 10ఓవర్లలో 2వికెట్లుకోల్పోయి 85పరుగులు చేశారు. దాంతో చాంపియన్‌గా ఎస్ఆర్‌జె కాలేజి జట్టు నిలవగా రన్నర్స్‌గా ఉదయగిరి కాలేజి జట్టు నిలిచింది. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ ఎస్ఆర్‌జె డిగ్రీకాలేజి రిటైర్డ్ ప్రిన్సిపాల్ రఘురామచంద్రమూర్తి విజేతలకు బహుమతీప్రదానం గావించారు. ఈకార్యక్రమంలో కాలేజి ప్రిన్సిపాల్ జి.వరకుమారి, పీడీ



సిరిమామిళ్ళ వెంకటేశ్వర్లు, యూనివర్శిటి పరిశీలకులు డాక్టర్ ఏ.ప్రవీణ్‌కుమార్, కాలేజి వైస్‌ప్రిన్సిపాల్ టి.శ్రీనివాసులురెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అమరావతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో గురువారం ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణమంతా రంగవల్లికలతో నింపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో హాజరయ్యారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కె.సురేష్ మాట్లాడుతూ మన సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు మన పండుగల్లోనే దాగున్నాయన్నారు. కావున విద్యార్థులు పండుగలోని మూలాలను తప్పక తెలుసుకోవాలన్నారు. సంక్రాంతి పండుగంటేనే భోగి మంటలు.. పిండి వంటలు.. రంగవల్లికలు.. గొబ్బెమ్మలు.. హరిదాసులు.. కొత్త అల్లుళ్ల రాకపోకలు.. కోడి పందాలు.. ఎడ్ల పందాలు.. గాలి పటాలు..ఇలా సంక్రాంతి పండుగ ఆద్యాంతం విశిష్టతల సమ్మేళనం.. అంతటి ప్రఖ్యాతి గాంచిన సంక్రాంతి పండుగను ప్రతి ఇళ్లల్లో సంతోషంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు రేగిపళ్లతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ ఘటన దురదృష్టకరం : బీజేపీ నేత



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** తిరుమలలో వైకుంఠ వాసుని దర్శనం కోసం వచ్చిన భక్తులను టీటీడీ అజాగ్రత్త మూలంగా ఏకంగా వైకుంఠంకు పంపడం దురదృష్టకరమని బీజేపీ నేత మిడతల రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తిరుపతి చరిత్రలోనే భక్తుల మృతి సంఘటన మిగిలిపోతుంది. బాధితులకు నష్టపరిహారమే కాకుండా అజాగ్రత్త వహించిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. భక్తుల తోపులాటలు ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠినమైన నిర్ణయాలు టీటీడీ తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు.

## కనుపూరుపల్లి స్కూల్లో వివేకానందజయంతి




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం కనుపూరుపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పట్నం అనీల్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం స్వామి వివేకానందజయంతి, ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా అత్యంత కోలాహలంగా నిర్వహించారు. స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు అనీల్‌కుమార్, సహోపాధ్యాయుడు జి.నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో విద్యార్థులు పెద్దఎత్తున భోగిమంటలు వేశారు. విద్యార్థినిలు రంగురంగుల రంగవల్లులు తీర్చిదిద్దారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను వారు ముందస్తుగా నిర్వహించగా గ్రామస్థులను కూడా విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈపండుగల ప్రాధాన్యతలను గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించడం తోపాటు వారిచేత నిర్వహింపజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## తొలి ముస్లిం ఉపాధ్యాయురాలుకి నివాళి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని బిజ్జంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు ఘన నివాళులర్పించారు. అనంతరం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్కు రమణమ్మ, హెచ్ఎం షేక్ నాయబ్, ఎస్ఎంసీ చైర్మన్ కవిత, విశ్రాంత ఉపాధ్యాయులు దస్తగిరిఅహ్మద్, రామిరెడ్డి, గ్రామపెద్దలు మూలె సుబ్బారెడ్డి, నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి లక్ష్యాలను అధిగమించాలి




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించినల క్ష్యాలను సిబ్బంది నూరు శాతం అధిగమించాలని ఎంపీడీవో అప్పాజీ పేర్కొన్నారు. గురువారం స్థానిక స్త్రీశక్తి భవనంలో ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో 25 ఫారంపాండ్స్, రెండు గోకులం షెడ్లు, అమృత్ సరోవర్ ట్యాంకు, ఫిష్ పాండ్ తప్ప నిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. పనుల్లో సమయపాలన పాటిచండంతో కూలీల సంఖ్యను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాసరావు, ఎస్ ఏలు, టీఏలు తదితరులు పాల్గొన్నారు.

# లంబిని విద్యాలయంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలంలోని చేజర్ల లంబిని విద్యాలయంలో గురువారం ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యాలయం ఆవరణమంతా తోరణాలు చెరుకు గడలతో, రంగవల్లికలతో, పల్లెటూరి వాతావరణం తీసుకొచ్చారు. కాలుష్యం లేని భోగిమంటలతో వేడుకలకు నాంది పలికారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో హాజరయ్యారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రమేష్ మాట్లాడుతూ.. మన సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు మన పండుగల్లోనే దాగున్నాయన్నారు. కావున విద్యార్థులు పండుగలోని మూలాలను తప్పక తెలుసుకోవాలన్నారు. సంక్రాంతి పండుగంటేనే భోగి మంటలు,పిండి వంటలు, పూరిగుడిసెలు, గొబ్బెమ్మలు, హరిదాసులు, గాలి పటాలు, విద్యార్థిని విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, రంగా రంగవల్లికలలో పాల్గొన్న బాలికలకు బహుమతులు అందజేశారు. ఇలా సంక్రాంతి పండుగ ప్రఖ్యాతి గాంచిన సంక్రాంతి పండుగను ప్రతి ఇళ్లల్లో సంతోషంగా



జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లంబిని విద్యాలయం బృందం, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

# నరసింహస్వామి హుండీ లెక్కింపు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ పై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు గురువారం నాడు దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో హుండిల లెక్కింపు కార్యక్రమం జరుగగా హుండిల ద్వారా 5,47,818/- ఆదాయం, అన్నదానం హుండిల ద్వారా రూ.11,827/-లు ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి తెలియజేశారు. ఈ సందర్భంగా సుమారు 51 రోజులకు గాను ప్రధాన హుండిల ద్వారా రూ.4,24,240లు, తాత్కాలిక హుండిల ద్వారా రూ.70,566లు, కొండికాసుల హుండీల ద్వారా రూ.53,012లు ఆదాయం వచ్చింది అని, అదేవిధంగా బంగారం 6.750 మిల్లిగ్రాములు, వెండి 110 గ్రాములు కానుకలుగా వచ్చాయని ఆలయ కార్యనిర్వహణా ధికారి వేమూరి గోపి సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ నెల్లూరు పరిశీలకులు ఎం.సుదీర్, ప్రధాన అర్చకులు భాస్కరాచార్యులు, అర్చకులు కృష్ణమాచార్యులు, మురళీధరా చార్యులు, అప్పలాచార్యులు, రాఘవాచార్యులు, రిటైర్డ్ బ్యాంకు సిబ్బంది, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు జొన్నవాడ సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కబడ్డీ, ముగ్గులు పోటీల కరపత్రాలను ఆవిష్కరణ

**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలం జలదంకి గ్రామంలోని స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు సందర్భంగా జనవరి 13, 14, 15 తేదీలలో నిర్వహించు కావలి డివిజన్ క్రీడాకారులుకు కబడ్డీ పోటీలు, జలదంకి మండల మహిళలకు ముగ్గుల పోటీల కరపత్రాలను జలదంకి ఎస్ఐ లతీపునిష, ఎంపీడీవో బ్రహ్మయ్య చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో యువతి, యువకులు క్రీడలలో రాణించాలని పోటీలలో పాల్గొనే ప్రతి ఒక్క క్రీడాకారుడు స్నేహభావంతో పాల్గొవాలని ఈ క్రీడలలో గెలుపు, ఓటములు సహజమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పులుగుంట మధుమోహన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కంచర్ల వినోద్ నాయుడు, పంచాయతీ ఉపసర్పంచ్ కూరపాటి మాలకొండ రెడ్డి, జలదంకి ఎంపిటీసీ కుట్టుబోయిన మాధవరావు



యాదవ్, ఎంపీపీ గోచిపాతల వెంకటరమణయ్య, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ముడి కిషోర్ రెడ్డి, ఫయాజ్, కమిటీ సభ్యులు మర్రిబోయిన మధు కిషోర్, అత్తికపల్లి విభిత్ కుమార్, గోసు ప్రసాద్, ఏగూరి రఘు, సింగమనేని అరవింద్, వాకా హజరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శాలకు ఆర్వోసిస్టం వితరణ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని నర్రవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గురు వారం టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ మల్లంపాటి గురవయ్యనాయుడు రూ.15 వేల విలువ కలిగిన ఆర్వోసిస్టం వితరణ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యశాలకు వచ్చే రోగులు, సిబ్బందికి శు ద్ధిజలం అందించేందుకు తన సొంత నిధులతో ఆర్వోసిస్టం అందజేయడం



జరిగిందన్నారు. భవిష్యతులో వైద్యశాల మౌలిక వసతుల కల్పనకు తమవంతుగా సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు హరీష్ మనోజ, ఆరోగ్య పర్యవేక్షకులు రియాజ్, షఫీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సహకార శాఖ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ అమరావతి 2025 సంవత్సర డైరీ, క్యాలెండర్ గురువారం 9వ తేదీన జిల్లాల సహకార శాఖ అధికారి నెల్లూరులో బి.గురప్ప తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం నందు సహకార శాఖ ఉద్యోగులు సర్వీస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా యూనిట్ అధ్యక్షులు, అసిస్టెంట్ రిజిస్టార్ ఎం.మోహనకృష్ణ, కార్యదర్శి జిసిబివి కోటేశ్వరరావు, సీనియర్ ఇన్స్‌ఫెక్టర్లు పాల్గొన్నారు. సహకార శాఖ ఉద్యోగుల అసోసియేషన్ డైరీలో సహకార శాఖ ఉద్యోగులకు రోజువారి విధి నిర్వహణలో ఉపయోగపడే సమాచారంతో ఉందని ఈ డైరీలోని చట్టపర అంశాలు సిబ్బంది పాలనా అంశాలు ప్రతి ఉద్యోగికి ఎంతో ఉపయోగకరమని నెల్లూరు డిసిఓ బి.గురప్ప అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసీఓ కార్యాలయ అసిస్టెంట్ రిజిస్టర్ వీఆర్.లత, ఉమామహేశ్వరి, సీనియర్ ఇన్స్‌ఫెక్టర్ రసూల్ ఖాన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడుకి సన్మానం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్‌పేట మండలం గుంపర్లపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న చిన్నాబత్తిన శివకుమార్‌ను గురువారం ఘనంగా సన్మానించారు. 2024 సంవత్సరం యందు 22 క్యాజువల్ లీవులు, గాను ఒక్కటి కూడా వాడుకోకుండా పూర్తి 22 క్యాజువల్ లీవులు మిగిల్చినందుకు ఉపాధ్యాయుడు చిన్నాబత్తిన శివకుమార్‌కు అభినందనలు తెలియజేస్తు మండల విద్యాశాఖాధికారి ఎం.జ్యోతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతులూరయ్య షాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వందరోజుల సంసిద్ధత కార్యక్రమం పరిశీలన



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం గుంపర్లపాడు గ్రామంలోని జడ్పీహైస్కూల్లో జరుగుతున్న పదవ తరగతి వందరోజుల సంసిద్ధత కార్యక్రమాన్ని ఎంఈఓ ఎం.జ్యోతి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ జ్యోతి మాట్లాడుతూ.. సంక్రాంతి సెలవుల్లో పదవ తరగతి విద్యార్థులు ఇంటి వద్ద చేయవలసిన కార్యక్రమాల గురించి వివరించారు విద్యార్థులను వారి సామర్థ్యాలను బట్టి ఏ, బి, సి, డి గ్రూపులుగా డివైడ్ చేసి డి గ్రూప్ విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకొని చదివించాలి అనే విషయాన్ని ఉపాధ్యాయులకు వివరించారు అలాగే పాఠశాలలో విద్యార్థులు నిర్వహించినటువంటి ముందస్తు సంక్రాంతి సంబరాలు కార్యక్రమాలను ప్రారంభించి పిల్లలను అభినందించారు. పాఠశాల 8వ తరగతి విద్యార్థిని షేక్ సుదియా చేసినటువంటి 'సోది' ఏకపాత్రాభినయం పిల్లలను ఆకర్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పోతులూరయ్య ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# అదాని కృష్ణపట్నం పోర్టులో కంటి వైద్య శిబిరం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అదానీ కృష్ణపట్నం పోర్టు లాజిస్టిక్స్ వర్క్ షాప్, వేర్‌హౌస్ ఆఫీస్, ఎస్ఎస్ 2 బిల్డింగ్‌లో గురువారం వరకు 3 రోజుల పాటు జరిగిన కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జగదీష్ పటేల్ మాట్లాడుతూ.. ఉద్యోగుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు పోర్ట్‌కు సంబంధించిన నిబద్ధతను జగదీష్ పటేల్ పునరుద్ఘాటించారు. కంటి ఆరోగ్య సమస్యలను ముందస్తుగా రోగ నిర్ధారణ చేయడంలో మరియు చికిత్స చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న వైద్య, కంటి శిబిరాలతో కార్మికుల శ్రేయస్సును కాపాడేందుకు కొనసాగుతున్న ప్రయత్నాల ప్రాముఖ్యతను జగదీష్ పటేల్ నొక్కి చెప్పారు.మోడరన్ ఐ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ నెల్లూరు, అదానీ ఆక్యుపేషనల్ హెల్త్ సెంటర్ సహకారంతో నిర్వహించిన శిబిరంలో 422మంది ఉద్యోగులకు కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

మంత్రి నారాయణ మెప్పు పొందేందుకే

# పర్వతరెడ్డిపై ఆరోపణలు

## వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మజ్జిగ జయ కృష్ణారెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మంత్రి నారాయణ మెప్పు పొందే అందుకే నెల్లూరు సిటీ వైసిపి ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిపై అర్థరహిత ఆరోపణలు చేస్తున్నారని వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు మజ్జిగ జయ కృష్ణారెడ్డి ఆరోపించారు. గురువారం నెల్లూరు చిల్డ్రన్స్ పార్క్ రోడ్‌లోని రాంజీ నగర్ వైసిపి నగర నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టిడిపి నేత తిరుమల నాయుడు రాజకీయ పబ్బం గడుపుకునేందుకు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని అమర్యాదగా, స్థాయికి మించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. చంద్రశేఖర్ రెడ్డి వద్ద విద్యార్థిగా, విద్యార్థి విభాగం నేతగా మెలిగిన తిరుమల నాయుడుకి చంద్రశేఖర్ రెడ్డి మనస్తత్వం గురించి తెలియదాని ప్రశ్నించారు. పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కరోనా లాంటి కష్ట సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండి రెడ్ క్రాస్ ద్వారా ఎన్నో సేవలందించారని తెలిపారు. కరోనా సమయంలో మంత్రి నారాయణ ప్రజల్లో కూడా కనిపించకుండా.. పారిపోయారని ఎద్దేవా చేశారు. ఈరోజు చంద్రశేఖర్‌రెడ్డిని తిరుమల నాయుడు నువ్వు అని ఏకవచనంతో సంబోధించడం తోపాటు నారాయణ కార్యాలయం నుండి రాసి ఇచ్చిన స్క్రిప్ట్‌ను చదివి మాట్లాడటం సరికాదన్నారు. అన్నీ తెలిసిన తిరుమలనాయుడు ఈరోజు కేవలం రాజకీయ లబ్ధి కోసమే చంద్రశేఖర్‌రెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. సైకిల్ మీద తిరిగే తిరుమల నాయుడు ఇన్నోవా కారు లో తిరిగే స్థాయికి ఎలా వచ్చారు మాకు తెలుసునన్నారు. గతంలో ఇసుక విధానంపై పోరాటం చేసిన తిరుమల నాయుడు భవన నిర్మాణ కార్మికులను మభ్యపెట్టి వారి వద్ద నుంచి ఎంతెంత వసూలు చేశారో అందరికీ



తెలుసన్నారు. ఆ విషయం తెలిసి తెలుగుదేశం పార్టీ నేతలు మిమ్మల్ని దూరం పెట్టింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మొన్నటి వరకు ఇసుకను తిరుమల నాయుడు 35వేల రూపాయలకు అక్రమంగా అమ్మి సొమ్ము చేసుకున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని తిరుమల నాయుడు మాట్లాడితే బాగుంటుందని హెచ్చరించారు.

# ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం



## ● సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసగించిన సీఎం : మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో గురువారం కావలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వారి గృహం నందు నూతన సంవత్సరంలో మొదటిగా పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు అనేకమైన సంక్షేమ పథకాలు అందిస్తామని అలాగే రైతులకు రైతు రుణం ప్రతి సంవత్సరం అందిస్తామని, అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు తీసుకొస్తామని ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చినదని అలాగే ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అయినప్పటికీ ప్రజలకు చేసిన మంచి అనేది ఏమీ లేదని పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఎంతమంది పిల్లలు ఒక కుటుంబంలో చదువుతుంటే అంతమందికి 15 వేల రూపాయలు అందిస్తానని, అలాగే రైతులకు అందిస్తానన్న రుణం, ఎన్నో ప్రజలకు మేలైన కార్యక్రమాలు చేపడతామని 7నెలలు గడుస్తున్నప్పటికీ ఏదో కుంటి సాకులతో కాలయాపన చేస్తున్నారే కానీ ప్రజలకు మంచి చేసిందంటూ ఏమీ లేదు. అలాగే కావలి నియోజకవర్గం వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రూరల్ మండలంలోని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, రైతులకు సకాలంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా అనేక మంది రైతులకు ప్రభుత్వం అందించిన పథకాల గురించి వివరించారు. అలాగే కావలి పట్టణంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 120 ఎకరాలు ఆక్రమించుకున్నారని అది అసత్య ఆరోపణని తెలిపారు. అలాగే కావలి పట్టణంలో ఏదో తూతూ మంత్రంగా రోడ్లు వేసి ఏదో గొప్పలు చెప్పుకోవడం కాదు కానీ నిజమైన అభివృద్ధి చేసి చూపించాలని దానికి మేము కూడా సహకరిస్తామని తెలిపారు. అలాగే కలగోళమ్మ గుడి బ్రిడ్జి, తుమ్మలపెంట రోడ్డును త్వరగా పూర్తిచేసి ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాలని వారు కోరారు. అలాగే కావలి మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతికి పరాకాష్ట అని తెలిపారు. పారిశుద్ధ్యం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని అధికారులు లంచాల అవతారం ఎత్తి ఎవరైనా గృహాలు నిర్మించుకోవాలంటే భారీ మొత్తంలో అడుగుతున్నారని వారు తెలిపారు. అలాగే రాబోయేది మరలా వైసీపీ ప్రభుత్వమేనని, ప్రజలు ఎక్కడ కూడా భయపడద్దని ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ ప్రశ్నించాలని తెలిపారు. కావలి నియోజకవర్గంలో అధికారంలోకి వచ్చిన ఎమ్మెల్యేలు కక్షలతోనే కాలయాపన చేస్తున్నారని, అభివృద్ధి చేయాలని ప్రజలకు ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేంత వరకు ప్రతిపక్షంగా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి సంక్షేమ పథకాలు ప్రజలకు అందింతవరకు పోరాటం చేస్తామని, మా నాయకుడైన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జనవరి 29వ తేదీన తలపట్టే కార్యక్రమం కూడా జయప్రదంగా చేస్తామని కావలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఎక్కడ ప్రజలకు అన్యాయం జరిగిన ప్రశ్నించాలని అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఎల్‌ఆర్‌పల్లి-1 అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్త షేక్ షకీలా ఆధ్వర్యంలో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్తానిక ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత, సూపర్‌వైజర్ ఎం.రత్నమ్మల సూచనలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులకు హరిదాసు, రైతు తదితర వేషధారణలు గావించారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను గురించి చిన్నారులకు షకీలా వివరించారు. ఈపండుగల ప్రాధాన్యత, ప్రాచీనసాంప్రదాయాలను వారికి తెలియజేలా వేషధారణలు గావించి వివరించారు. ఈ వేడుకలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్ర సహాయకురాలు విజయమ్మ, చిన్నారులు, వారి తల్లులు, పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.






సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9963827227


# ముక్కోటి ఏకాదశి గరుడ సేవ ఉత్సవం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో జనవరి 10 శుక్రవారం నాడు వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉదయం 4.00 గంటలకు కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు గరుడ వాహనం పై శ్రీవారి ఉత్తర ద్వార దర్శనం ఉదయం 4.00 గంటల నుండి 10.00 గంటల వరకు నిర్వహించబడును అని ఆలయ అధికారులు తెలిపారు. పై కార్యక్రమానికి అభిషేకం, ఊంజల్ సేవ, పూలంగి సేవ, గరుడ సేవకు ఉభయకర్తలుగా నెల్లూరు జిల్లా వాస్తవ్యులు శ్రీ రేవూరు పూర్ణ చంద్ర శేఖర్‌రావు, వారి సతీమణి శ్రీలక్ష్మి, శ్రీ పూనంగి శివ పవన్, వారి సతీమణి సాయిలత వ్యవహరించెదరు అని తెలిపారు. భక్తులందరూ కొండ బిట్రగుంట, శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశిన జరుగు శ్రీవారి వైకుంఠ ఏకాదశి గరుడ సేవ మహోత్సవాన్ని తిలకించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి శ్రీవారి కృపకు పాత్రులు కావలసినదిగా ఆలయ అధికారులు తెలిపారు.

# నేటి దినపత్రిక 'సూర్య' క్యాలెండర్‌ను ఆవిష్కరణ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక ముసునూరు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో గురువారం నేటి దినపత్రిక 'సూర్య' క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కావ్య మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడో నలుమూలల జరిగిన ఒక దృశ్యాన్ని వెలుగులోకి ఈరోజు నిమిషాల్లోనే బయటకు తీసుకొస్తూ ప్రజలకు అందిస్తున్న మీడియా రంగ యాజమాన్యాన్ని అభినందించాలని తెలిపారు. ఎక్కడో జరిగిన యుద్ధములే కావచ్చు చెడు కానీ మంచి కానీ జరిగిన వెంటనే ప్రజలకు అతి తక్కువ సమయంలో చేరుస్తున్న మీడియా రంగానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. దినదినాభివృద్ధి చెందుతూ, విజయాన్ని నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజలకు, ప్రభు త్వానికి వారిదిగా పనిచేస్తూ అనేక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేయాలని తెలిపారు.